క్లుప్తంగా

అనసూర్యమ్మ కుటుంబానికి పరామర్శ

నిడమనూరు : మండలంలోని వెనిగండ్ల సింగిల్ విండో చైర్మన్ కేవీ రామారావును ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ నల్లగొండలోని ఆయన నివాసంలో గురువారం పరామర్శించారు. కేవీ రామారావు తల్లి, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ కొప్పోలు అనసూర్యమ్మ ఈనెల 6తేదీన అనారోగ్యంతో మృతి చెందారు. అనసూర్యమ్మకు ముగ్గురు కుమార్తెలు, ముగ్గురు కుమారులు ఉన్నారు.

ఏరియా ఆస్పత్రిలో అల్పాహారం పంపిణీ



ఏరియా ఆస్పత్రిలో రోగుల బంధువులకు అల్పాహారం అందజేస్తున్న సభ్యులు

మిర్యాలగూడ అర్బన్ : లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏరియా ఆస్పత్రిలో అందిస్తున్న అల్పాహార కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మంజుల, డాక్టర్ అన్వేష్‌ల ఆధ్వర్యంలో గురువారం రోగుల బంధువులకు డాక్టర్లు మంజుల, అన్వేష్‌లు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏరియా ఆస్పత్రికి వచ్చే పేదలకు నిత్యం అల్పాహారం అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆర్‌సీ మాశెట్టి శ్రీనివాస్, లయన్ ఏచూరి భాగ్యలక్ష్మి, మురహరి, లింగయ్య, బీఎం నాయుడు, రఫీ తదితరులు ఉన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

మాడుగులపల్లి : మండలంలోని గుర్రప్పగూడెంలో నూతనంగా నిర్మించిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. అనంతరం వేద మంత్రోచ్ఛరణల నడుమ ఆలయంలో మూల విరాట్‌ను, ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. పూజా కార్యక్రమాల్లో గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, రాంరెడ్డి, నారాయణరెడ్డి, మనోహర్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు.


పెద్దవూరలో 16కిలోల చేప లభ్యం



వలలో పడిన చేపను చూపుతున్న మత్స్యకారుడు

పెద్దవూర : మండల కేంద్రంలోని చింతలచెరువులో మృగశిర కార్తె రోజు మత్స్యకారులకు 16 కిలోల బొచ్చ చేప లభ్యమైంది. రోజులాగే మండల కేంద్రంలోని చింతలచెరువులో మత్స్యకారులు బుధవారం రాత్రి వలలు వేశారు. గురువారం ఉదయం వలలను తీస్తుండగా వలలో 16 కిలోల బొచ్చ చేప కనిపించింది. దీంతో మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేశారు. మృగశిర కార్తె రోజు సహజంగానే చేపలకు గిరాకీ ఎక్కువగా ఉంటుంది. చెరువులో ఇంత పెద్ద చేప దొరకడం ఇదే తొలిసారని మత్స్యకారులు చెబుతున్నారు. కిలో రూ.280ల చొప్పున మత్స్యకారుడు విక్రయించగా మొత్తం రూ.4480లు వచ్చినట్లు తెలిపారు.

ప్రజారోగ్య సంరక్షణకు ప్రభుత్వం కృషి



పల్లె దవాఖానా భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ శ్రీవిద్య

మాడుగులపల్లి : ప్రజారోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు అన్నారు. మాడుగులపల్లి మండలంలోని పాములపాడు గ్రామంలో పల్లె దవాఖానా నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేసి ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యే భాస్కర్‌రావు చొరవతో పాములపాడు, ఆగామోత్కూర్, తోపుచర్ల గ్రామాలకు పల్లె దవాఖానాలు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, సర్పంచ్ యాతం లక్ష్మి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు కలింగరెడ్డి, పీహెచ్‌సీ వైద్యాధికారి సంజయ్‌కుమార్, మండల కో ఆప్షన్ సభ్యుడు మౌలాలి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాబయ్య, పంచాయతీరాజ్ ఏఈ నరేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఊరూరా చెరువుల పండుగ



అడవిదేవులపల్లి : చెరువు వద్దకు బోనాలతో వెళ్తున్న నాయకులు, మహిళలు



త్రిపురారం : బాబుసాయిపేటలో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు, ప్రజాప్రతినిధులు, నాయకులు

మిర్యాలగూడ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాసనగర్‌లో చెరువు పండుగను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం కోలాటాలు, బతుకమ్మలతో మహిళలు నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని చెరువు కట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని ఆలగడప గ్రామంలో చెరువు వద్ద నిర్వహించిన సహపంక్తి భోజనాల్లో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతిలక్ష్మీ, సర్పంచ్ భోగవెల్లి వెంకటరమణచౌదరి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

హాలియా : తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అనుముల మండలంలో ఊరూరా చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఆయా గ్రామాల ప్రజలు డప్పుచప్పులతో పెద్ద ఎత్తున చెరువు కట్టల వద్దకు చేరుకున్నారు. మహిళలు బోనాలు, బతుకమ్మలను ఎత్తుకొని చెరువుల వద్దకు తరలి గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. అనంతరం చెరువుల పండుగకు హాజరైన వారందరికీ మాంసాహారంతో కూడిన భోజనాలను వడ్డించారు.

డిండి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం మండలంలో ఊరూర చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లోని మహిళలు బతుకమ్మలు, బోనాలెత్తుకోని డప్పు చప్పుళ్ల మధ్య గ్రామ పురవీధుల గుండా తిరుగుతూ చెరువుల వద్దకు వెళ్లి గంగమ్మ దేవతకు నైవేద్యం సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం చెరువుల వద్ద ప్రజలు పంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ శ్రీనువాసులు, ఏఈ ఫయాజ్, ఆర్ఐ.శ్యామ్ నాయక్, సర్పంచ్ సాయమ్మ, గ్రామకార్యదర్శి సతీష్ చంద్ర, డిండి మత్స్యశాఖ సొసైటీ చెర్మన్ కాశన్న, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామకార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం చెరువుల పండుగలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అడవిదేవుపల్లి భాస్కర్‌రావు చెరువులు, జిలకరకుంట చెరువు, మొల్కచర్లలోని మల్లప్ప చెరువుల వద్ద చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, డీఈ సంపత్, ఎంపీడీఓ కార్యాలయం సినియర్ అసిస్టెంట్ అమీర్‌అలీ, ఏఈ మహేష్, సర్పంచ్‌లు కొత్తమర్రెడ్డి, ఫకీరానాయక్, బాలునాయక్, ప్రియాంక, టీఆర్ఎస్ మండల కార్యదర్శి శ్రీనునాయక్, అడవిదేవులపల్లి ఉప సర్పంచ్ కేశబోయిన కొండలు, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్లు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



మాడుగులపల్లి : కల్వలపాలెంలో..



కొండమల్లేపల్లి : గుమ్మడవెల్లిలో..

మాడుగులపల్లి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో గురువారం చెరువు పండుగను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం మహిళలు కోలాటాల నడుమ బతుకమ్మలు, బోనాలతో ఊరేగింపుగా చెరువుల వద్దకు చేరుకొని గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. పండుగ వాతావరణం ప్రతిబింబించేలా చెరువు గట్లను ముగ్గులు, తోరణాలతో అలకరించి ఆడిపాడారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సాగునీటి రంగం పురోగతికి ప్రభుత్వం చేసిన కృషిని ఈ సందర్భంగా నీటి పారుదల అధికారులు వివరించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు చెరువు వద్దే సహపంక్తి భోజనాలు చేశారు.

త్రిపురారం : మండల వ్యాప్తంగా గ్రామాల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా చెరువుల పండుగను గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని మహిళలు బోనాలతో బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించి కోలాటాలు, గిరిజనులు సంప్రదాయ నృత్యాలతో వీధుల వెంట ఊరేగింపుగా చెరువులకు వద్దకు వెళ్లి గంగమ్మకు పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు భోజనాలు వడ్డించారు. బాబుసాయి పేట, పెద్ద దేవుల పల్లి గ్రామాల్లో చెరువుల వద్ద చెరువుల పండుగను ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు బహునూతుల నరేందర్, సర్పంచ్‌లు అనుముల శ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్ కుమార్, టాకూర్ బాలరాణి బాయి, కామర్ల జానయ్య, ఎంపీటీసీ రాము, అనంతరెడ్డి, శ్యాం సుందర్ రెడ్డి, ఎంపీపీ సలహాధారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, సాంబయ్య, మట్టయ్య మండల అధికారులు ఉన్నారు.

కొండమల్లేపల్లి : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం కొండమల్లేపల్లి మండల పరిధిలో ఊరూరా చెరువల పండుగను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలు బోనాలు, బతుకమ్మలతో చెరువు కట్టల వద్ద పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని గుమ్మడవెల్లి, పెండ్లిపాకల, గుడితండా, జానిగానితండా, కొత్తబావి గ్రామాల పరిధిలో గల చెరువుల వద్ద బతుకమ్మ ఆటలు ఆడి పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాలరాజు రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, సర్పంచ్‌లు కుంభం శ్రీనివాస్‌గౌడ్, లింగం యాదవ్, జబ్బుయాదయ్య, గంధం సురేశ్, యుగంధర్‌రెడ్డి, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

పెద్దవూర : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం రాత్రి మండలంలోని అన్ని గ్రామాల్లో ఊరూరా చెరువుల పండును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పెద్దవూర, తుంగతుర్తి, వెల్మగూడెం, పోతునూరు, పులిచర్ల తదితర గ్రామాల్లో మహిళలు ప్రత్యేకంగా బతుకమ్మలను ఎత్తుకుని డప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించి చెరువుల వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చెరువు కట్టలపై సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సైదులుగౌడ్, ఎంపీడీఓ కె.విజయకుమారి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవినాయక్, బ్రహ్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఢాకునాయక్, సర్పంచ్‌లు విష్ణుప్రియాసైదులు, శ్రీను, నాగ య్య, ఎండీ.హైమద్‌అలీ, లక్ష్మయ్య ఉన్నారు.

వేములపల్లి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా గురువారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఊరూరా చెరువు పండుగను ఘనంగా నిర్వహించారు. శెట్టిపాలెం చెరువు కట్ట వద్ద కట్ట మైసమ్మకు తహసీల్దార్ వెంకటేశం, జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మతో కలిసి పూజలు చేశారు. అనంతరం బతుకమ్మ, కోలాటాలతో సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అజ్మీరాదేవిక, సర్పంచ్‌లు మజ్జిగపు పద్మసుధాకర్‌రెడ్డి, మల్లయ్యయాదవ్, కరుణాకర్‌రెడ్డి, రాజు, వెంకట్‌రెడ్డి, కట్టా మల్లేష్, పాల్గొన్నారు.



డిండిలో..



శెట్టిపాలెం చెరువు వద్ద కట్ట మైసమ్మకు పూజలు చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



పెద్దవూర : చింతలచెరువు వద్ద పూజలు చేస్తున్న నాయకులు



మాడుగులపల్లి : చెరువుపల్లిలో బోనాలతో ఊరేగింపుగా చెరువు వద్దకు వెళ్తున్న గ్రామస్తులు

రేపు జాతీయ లోక్ అదాలత్

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ కోర్టులో ఈనెల 10న జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి కె.కవిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కక్షిదారులు రాజీపడదగిన కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. అలాగే మండల న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

పెద్దవూర : విద్యుదాఘాతానికి గురై పాడి గేదె మృతి చెందింది. ఈ ఘటన గురువారం పెద్దవూర మండలంలోని పులిచర్ల గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మాడుగుల లక్ష్మమ్మ తన గేదెలను మేపటానికి గురువారం వ్యవసాయ పొలాలకు తోలుకుని వెళ్లింది. బుధవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షానికి విద్యుత్ తీగలు తెగి భూమిపై పడ్డాయి. మేసుకుంటూ వెళ్లిన గేదె తెగిపడిన విద్యుత్ తీగలను తాకడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ రూ.50వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు.

బాధితుడికి ఆర్థిక సాయం

గుర్రంపోడు : అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని బొల్లారం గ్రామానికి చెందిన తరి వీరయ్యకు గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెల్గపూరి కరుణాకర్‌రావు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య బాధితులకు తన వంతు సాయం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కులు వెల్గపూరి రాంబాబు, శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చెరువుల పండుగతో ప్రజాధనం వృథా



మాట్లాడుతున్న వెంకటేష్

పెద్దవూర : బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో చెరువుల పండుగతో ప్రజాధనాన్ని వృథా చేస్తుందని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదిమళ్ల వెంకటేష్, అధ్యక్షుడు తంగెళ్ల సత్యనారాయణరాజులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో చెరువుల పూడిక ద్వారా ఆంధ్రా కాంట్రాక్టర్లను బాగు పెట్టి తెలంగాణ ప్రజలకు మందు, మాంసం పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. మిగులు ఉన్న రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత బీఆర్ఎస్‌దే నన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు కుక్కమూడి ముత్యాలు, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ప్రసాద్, నాయకులు సత్యనారాయణ, సుధాకర్, శేఖర్ ఉన్నారు.

మిషన్ కాకతీయతో చెరువులకు జలకళ

● ఎమ్మెల్యే రవీంద్రకుమార్



చెరువు వద్ద పూజలు నిర్వహించి పూలు చల్లుతున్న ఎమ్మెల్యే

దేవరకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయతో చెరువులు జలకళను సంతరించుకున్నాయని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకల్లో భాగంగా గురువారం నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చెరువుల పండుగలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేవరకొండ మండల పరిధిలోని కొండభీమనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చెరువు వద్ద నిర్వహించిన చెరువుల పండుగలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాగు, సాగు నీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యతనిస్తూ అధిక నిధులు కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అంతకు ముందు చెరువు వద్దకు మహిళలు బతుకమ్మలను తీసుకొచ్చి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరాం, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, విద్యావతి వెంకట్‌రెడ్డి, ఈఈ యాదవ్‌కుమార్, తదితరులున్నారు.

పెరిగిన భూగర్భ జలాలు

గుర్రంపోడు : తెలంగాణ ప్రభుత్వం మిషన్ కాకతీయ ద్వారా చేపట్టిన చెరువుల అభివృద్ధితో భూగర్భజలమట్టం 8.05 మీటర్లకు పెరిగిందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. గురువారం సాయంతం గుర్రంపోడు గ్రామ చెరువు వద్ద చెరువుల పండుగ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మన్నెం రంజిత్ యాదవ్, జెడ్పీటీసీ గాలి సరితా రవికుమార్, సర్పంచ్ షేక్ మస్రత్ సయ్యద్‌మియా ఉన్నారు.



చెరువుల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

కేసీఆర్ విజన్‌తో తెలంగాణ నంబర్ వన్



బొడ్రాయికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే భగత్

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : సీఎం కేసీఆర్‌కు ఉన్న విజన్‌తోనే తెలంగాణ అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలిచిందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని రాజవరం గ్రామంలో నిర్వహించిన ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆనవాళ్లు కోల్పోయిన చెరువులను సైతం మిషన్ కాకతీయ పథకం ద్వారా పూడికలు తీసి ఏడాదికి రెండు పంటలను పండేలా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. నాడు చేపలను దిగుమతి చేసుకునే స్థాయి నుంచి నేడు ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణలో మత్స్యసంపద పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య, తిరుమలగిరి దేవస్థాన కమిటీ చైర్మన్ నాగేండ్ల వెంకట్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ పోలేపల్లి సైదమ్మ ఆంజనేయులు, ఉప సర్పంచ్ దండెం గాలయ్య, నాయకులు పోతుగంటి తిరుమల్, సత్తయ్య, చిన్న మైసయ్య, లింగాల నాగేశ్వర్‌రావు, మేకల రాము, ఎస్‌కే నయీంపాషా, చాంద్‌పాషా, హేమానాయక్, శ్రీను, శివ, ఏడుకొండలు, వజీర్‌పాషా, నాగరాజు, వెంకటేశ్వర్లు, సోమయ్య, విష్ణు, వెంకట్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

దేవరకొండ : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్ట బద్దత కల్పించాలని ఎంఎస్‌పీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కందుకూరి సోమన్న డిమాండ్ చేశారు. గురువారం దేవరకొండ పట్టణంలోని సిల్వర్ జూబ్లీ క్లబ్‌లో ఇందుకు సంబంధించి కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. జూన్ 11న వలిగొండలో నిర్వహించనున్నా ఉమ్మడి జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బోడ సునీల్,ఎంఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షుడు మారెపాక గోపాల్,అంకూరి నాగరాజు,మారెపల్లి యాదగిరి,మాతంగి హరికృష్ణ పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు



యూనియన్ బ్యాంకు ఖాతాదారుల ప్రాజెక్టు పవర్ కార్యక్రమంలో పాల్గొన్న బ్యాంకు సిబ్బంది

మిర్యాలగూడ అర్బన్ : యూనియన్ బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తున్నామని ఆ బ్యాంకు డీజీఎం మోహన్‌దాస్ అన్నారు. గురువారం స్థానిక వైష్ణవి హోటల్లో యూనియన్ బ్యాంకు ఖాతాదారుల ప్రాజెక్టు పవర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకింగ్ వ్యవస్థలో మరింత విస్తరింపజేయడానికి జిల్లా అభివృద్ధి పథకం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా 126 జిల్లాలను గుర్తించామని అందులో 6జిల్లాలను ఖాతాదారుల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా రుణ పథకాలు, డిపాజిట్ పథకాలను రూపొందిచినట్లు చెప్పారు. మారుతున్న ఆర్థిక వ్యవస్థలో ఖాతాదారుల అవసరాలను గుర్తించి సేవలు అదిస్తున్నామని తెలిపారు. రైస్ మిల్లర్లకు సైతం రుణాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, భవిష్యతులో ఆన్‌లైన్ ద్వారా రుణ సదుపాయం కల్పిస్తామని, పూర్తిగా డిజిటలైజేషన్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ రీజినల్ హెడ్ ఆర్ సత్యనారయణ, ఏజీఎం బీఎస్ శ్రీనివాస్, మురళికృష్ణ పాల్గొన్నారు.

గాలివాన బీభత్సం.. ఇళ్లు ధ్వంసం



డిండి: ఎర్రగుంటపల్లిలో ధ్వంసమైన ఇంటిని పరిశీలిస్తున్న తహసీల్దార్

డిండి : మండల పరిధిలోని ఎర్రగుంటపల్లిలో బుధవారం సాయంత్రం గాలివానకు ఇళ్ల పై కప్పు రేకులు లేచిపోయాయి. వర్షం కురిసిన సమయంలో ఇళ్లలో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని బాధితులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ గురువారం ఘటనా స్థలానికి వెళ్లి ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ఐ శ్యామ్‌నాయక్ పంచనామా నిర్వహించగా మొత్తం 37ఇళ్ల పైకప్పు రేకులు లేచిపోగా వాటిలో 30 ఇళ్లు పాక్షికంగా, 7ఏళ్లు పూర్తిగా ధ్వంసమైనట్లు గుర్తించారు. బాధితులకు నష్ట పరిహారం అందించేందుకు పంచనామా ఆధారంగా తయారు చేసిన నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తహసీల్దార్ పేర్కొన్నారు. అదేవిధంగా ధ్వంసమైన ఇళ్లను బీజేపీ నాయకులు లాలూనాయక్ ఆ పార్టీ మండలాధ్యక్షుడు వనం నరేందర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. బాధితులను పరామర్శించిననంతరం నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారుల వెంట సర్పంచ్ రాధా వెంకటయ్య, బీఆర్ఎస్ పార్టీ యూత్ విభాగం మండలాధ్యక్షుడు మల్‌రెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిడమనూరు : మండలంలో గురువారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. మండలంలోని వివిధ గ్రామాల్లో ఇళ్లపై, వాహనాలపై కూలిపడ్డాయి. ముకుందాపురంలో పెద్ద చెట్టు కూలి అక్కడే నిలిపిన రాములకు చెందిన స్కూటీపై పడడంతో ధ్వంసమైంది. అదే గ్రామంలో మూడు ఇళ్ల పై కప్పులు దెబ్బతిన్నాయి. మండలంలోని వేంపాడ్‌లో బత్తుల సుజయ్ ఇంటి రేకులు విరిగిపోయాయి. తుమ్మడం కోటమైసమ్మ గుడి వద్ద సైతం గాలివానకు రేకులు లేచి పోయాయి. గురువారం ఇక్కడ మొక్కులు చెల్లించుకోవడానికి వచ్చిన భక్తులకు తీవ్ర ఇబ్బంది కలిగింది. మండలంలో అక్కడక్కడ రహదారులపై చెట్లు విరిగి పడిపోయాయి.

గుర్రంపోడు : మండలంలో గురువారం సాయంత్రం బలమైన ఈదురుగాలలతో కూడిన వర్షానికి చాలా గ్రామాల్లో చెట్లు విరిగిపడ్డాయి. నల్లగొండ–దేవరకొండ ప్రధాన రహదారిపై కొమ్మలు విరిగి రోడ్డుకు అడ్డంగా పడిపోయాయి. మామిడి, నిమ్మ తోటల్లో కాయలు రాలిపోయాయి. పలు చోట్ల ఇంటిపై కప్పులు లేచిపోయాయి. ముల్కలపల్లిలో ఇంటికప్పు లేచిపోయిన కుటుంబానికి ఎస్ఐ శివప్రసాద్ ఆర్థిక సాయం అందజేశారు.



నిడమనూరు : వేంపాడ్ వద్ద గాలివానకు ధ్వంసమైన ఇంటి పై కప్పు



గుర్రంపోడు : పిట్టలగూడెం రోడ్డుకు అడ్డంగా విరిగిపడిన చెట్టు

ప్రభుత్వ బడుల బలోపేతానికి సహకరించాలి

మిర్యాలగూడ టౌన్ : రెండున్నరేళ్లు నిండిన పిల్లల పేర్లను అంగన్‌వాడీ కేంద్రంలో తప్పని సరిగా నమోదు చేయించుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లీలాకుమారి అన్నారు. గురువారం పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపు సెక్టార్ పరిధిలోని సంతోష్‌నగర్–1 అంగన్‌వాడీ కేంద్రంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడేళ్లు నిండిన తరువాత పిల్లలను ముందుగా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని, ఆటా–పాటాలతో విద్యను నేర్పించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు లతీఫాసుల్తానా, లక్ష్మి తదితరులున్నారు.

మాడుగులపల్లి : ప్రభుత్వ బడుల బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కుక్కడం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నన్నూరి వెంకట్‌రెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం సిబ్బందితో కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు అదే విధంగా మండలంలోని పాములపాడు, ఇందుగుల, చెరువుపల్లి, గండ్రవానిగూడెం, భీమనపల్లి గ్రామాల్లోనూ బడిబాట కొనసాగింది. కార్యక్రమంలో కుక్కడం సర్పంచ్ గోవిందరెడ్డి, పంచాయతీ కార్యదర్శి షకీరా బేగం, సిబ్బంది జుబేదా బేగం, వెంకట్‌రెడ్డి, రేణుక, నాగేంద్రమ్మ, ఎస్ఎంసీ చైర్మన్ నరేష్ పాల్గొన్నారు.



హాలియా : బడిబాట ర్యాలీలో పాల్గొన్న ఎంఈఓ బాలునాయక్

హాలియా : ప్రభుత్వ పాఠశాల్లోనే అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్య అందుతుందని అనుముల మండల ఎంఈఓ లావూరి బాలునాయక్ అన్నారు. బడిబాట కార్యక్రమాన్ని పురష్క రించుకుని గురువారం హాలియా పట్టణంలోని గోడుమడక బజారులో నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామమూర్తి, దివ్యలక్ష్మి ఉన్నారు.

నిడమనూరు : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ బాలునాయక్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నుంచి గురుకుల, మోడల్ స్కూల్‌కు ఎంపికైన విద్యార్థుల ఫొటోలతో కూడిన ఫ్లెక్సీని ప్రదర్శించి, కరపత్రాలను పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ సారి కూడా నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాపాధ్యాయుడు కర్నాటి శ్రీనుకుమార్, విద్యార్థులు ఉన్నారు.